విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

యమా ఇండియన్ రిబ్బన్ కంపెనీ నిర్మాణ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-రాంబిల్లి/అచ్యుతాపురం: అచ్యుతాపురం సెజ్ పరిధిలో రాంబిల్లి మండలంలో యమ ఇండియా రిబ్బన్ కంపెనీ శంకుస్థాపన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, డైరెక్టర్ - సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ అనిల్ కుమార్, అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి, యలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు, సెక్రటరీ-చైనీస్ ఎంబసీ-న్యూఢిల్లీ, యు యాంగ్, డబ్ల్యు.యు జూన్ నిమి, ఏపీఐఐసీ జడ్ ఎం.త్రినాధరావు, చైనా జనరల్ కాన్సులేట్-కోల్‌కతా, జహ లీయూ, యమ రిబ్బన్ ఇండియా డైరెక్టర్ స్టీవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యమ రిబ్బన్ గ్రూప్ ప్రపంచంలోనే అతిపెద్ద రిబ్బన్లు బౌస్ తయారీ సంస్థ అని, 300 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తున్న ఈ కంపెనీ కొత్త యూనిట్లో ఎక్కువగా మహిళా ఉద్యోగులే ఉంటారని తెలిపారు. స్థానికులకు ఉపాధి కల్పనలో ప్రాధాన్యత ఇస్తామని, ఉత్పత్తులు యుఎస్, యూరోపి యన్ మార్కెట్‌లకు ఎగుమతి చేయబడతాయని, కంపెనీ అభివృద్ధి చేయడానికి సహకరిస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, 2023 డిసెంబరు నాటికి ట్రయల్ ఉత్పత్తిని ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నామని యమ ఇండియా కంపెనీ డైరెక్టర్ స్టీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఇండియన్ డైరెక్టర్ శివ ప్రసాద్, కంపెనీ మేనేజర్లు క్రాంతి కుమార్, శివ, జగన్, మోహన్, రవి, రామసురేష్, అశోక్, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యం సుసాధ్యమైన వేళ....!

- అన్యాక్రాంతమైన ఏయూ భూములు తిరిగి స్వాధీనం
- ఆస్తులు పరిరక్షణపై హర్షం వ్యక్తం చేస్తున్న వర్సిటీ వర్గాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆస్తులను కాపాడుకొనేలా గత కొన్నేళ్లుగా వర్సిటీ ఉన్నతాధికారులు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఏయూ ఏర్పాటు చేసి వందేళు కావస్తున్న ఈ తరుణంలో దశాబ్దాలుగా యూనివర్సిటీ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అవుతున్న వేళ దీనంతటికీ ఊరటనిచ్చేలా అన్యాక్రాంతమైన భూములను ఆంధ్రా యూనివర్సిటీ తిరిగి స్వాధీనం చేసుకోవడం, మిగిలిన భూములను పరిరక్షించుకోడానికి ప్రత్యేక పకడ్బందీ చర్యలు చేపట్టడంపై విద్యావేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయంకు తొలినాళ్లలో 500 ఎకరాల భూములు ఉండేవి. అవి నెమ్మదిగా కొంతమంది ఆక్రమణదారులు చేతుల్లోకి పోగా ప్రస్తుతానికి 400 ఎకరాలకు పైగా భూమి మాత్రమే మిగిలింది. దీనికి శతాబ్దాల కాలంగా వర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రర్‌లుగా పనిచేసిన అప్పటి అధికారుల ఉదాసీనతే ప్రధాన కారణమని ఏయూ పూర్వ ఆచార్యులు, విద్యార్థులు ఇప్పటికీ ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. అప్పటి వర్సిటీ ఉన్నతా ధికారుల ఉదాసీనత కారణంగా పోలమాంబ గుడి ఆలయం ఆనుకుని వర్సిటీ స్థలాలతోపాటు, పిఠాపురంకాలనీ, మంగాపురం కోలనీ, శివాజీపాలెం ఏరియాలు ఆనుకొని ఉన్న ఏయూ స్థలాలు ఎకరాలకెకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. పెద్ద ఎత్తున భవంతులు ప్రహరీ దాటుకొని వర్సిటీ స్థలాల్లో వెలిశాయి. అప్పట్లో యూనివర్సిటీలో పనిచేసిన కొంతమంది సిబ్బంది కూడా ఆక్రమణదారులకు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. తదుపరి కాలంలో ఏయూ వీసీలుగా వచ్చినవారు పోయిన భూములు ఎలాగూ పోయాయి ఉన్నవాటినైనా రక్షించుకుందాం అంటూ కొంతవరకు కృషి చేశారు కానీ పకడ్బందీ పరిరక్షణ చర్యలు మాత్రం చేపట్టలేదనే చెప్పాలి. పోయిన ఆస్తుల విషయంలో న్యాయ పోరాటానికి కొంతవరకు సిద్ధపడిన తరువాత కాలంలో మిన్నకుండి పోయారని వర్సిటీ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో గత మూడేళ్ల కాలంలో ఏయూ ఆస్తుల పరిరక్షణకు వర్సిటీ ఉన్నతాధికారులు పకడ్బందీ ప్రణాళికలు రచించారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి నేతృత్వంలో ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళుతూ తొలుత ఖాళీ స్థలాలను అభివృద్ధిచేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రహరీను పటిష్టం చేసి భవిష్యత్తులో అక్రమణలు చోటుచేసుకోకుండా చేయగలిగారు. ఇదంతా చేయగలిగారుగాని ఏయూ నుంచి మద్దిలపాలెం వెళ్లే రహదారికి ఆనుకొని ఉన్న కొంత భూమిలో పోలమాంబ ఆలయం ఆనుకొని సుమారు రెండెకరాల వర్సిటీ భూమిలో పలువురు దశాబ్దాల కాలంగా షెడ్లు నిర్మించడంతో పాటు వాటిలో కొన్నింటిని అమ్మకాలు జరగడం, అద్దెకు ఇవ్వడం వంటివి కూడా జరిగాయి. ఆ భూమి దాదాపుగా ఏయూ చేజారిపోయిందని అందరూ భావించారు. తొలుత రహదారికి ఆనుకొని వర్సిటీ స్థలంలోను షెడ్ లును కొంత కాలం క్రితం అధికారులు తొలగించారు. దీంతో పోలమాంబ ఆలయం పక్కనున్న భూమి సంగతేంటి అనే మీమాంస నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రధాని విశాఖ పర్యటన, ఏయూ బహిరంగ సభ కారణంగా వర్సిటీకు చెందిన ఆ భూమిని కూడా అధికారులు తిరిగి చేజిక్కించుకోగలిగారు. ఆ భూముల్లో నిర్మించిన దుకాణాలను తొలగించి, కబ్జా చేసిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఏది ఏమైనా చాలా కాలంగా ఆక్రమణలకు గురైన విలువైన ఏయూ భూములు తిరిగి స్వాధీనం చేసుకోవడం పట్ల పలువురు ఏయూ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు తో పాటూ నగర పౌరులు దీనిని స్వాగతిస్తున్నారు.

బెహరాకు సన్మానం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ ఇందిరానగర్ శ్రీ మోదకొండమ్మ ఆలయ నూతన కమిటీగా ఎన్నికైన సభ్యులంతా జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరినీ బెహరా భాస్కర రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో 92వ అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, కమిటీ అధ్యక్షులు ఉల్లూరి ప్రకాశరావు, ఉపాధ్యక్షులు పి.అర్జున్, కార్యదర్శి కోనేటి నూకరాజు, కోశాధికారి రెడ్డి విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు బంగారు తులసీరామ్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆలేటి నూరిబాబు, సభ్యులు కొమ్మనాపల్లి త్రినాధరావు, మార్కండేయ రాజశేఖర్, కడిమి రామకృష్ణ, పోకల భాను తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనకు పైలా విరాళం

విశాలాంధ్ర - చీడి కాద: మండ లంలోని తురువోలు గ్రామంలో కార్తీక మాసం పర్వ దినాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధనలో టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని ఐదువేల రూపాయలు విరాళం అందజేశారు. మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత్రుని సింహాచలంనాయుడు, రెడ్డి సన్యాసినాయుడు, పాత్రుని సురేష్, పాత్రుని శ్రీరాంమూర్తి, రెడ్డి కోటి ముర్రు గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏకేసీ కాలనీలో అన్నసమారాధన

విశాలాంధ్ర - మల్కాపురం: గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల సందర్భంగా 40వ వార్డు ఏకేసీ కాల నీలో గౌరీ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూని యన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్, 63వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ విలక రామ్మోహన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ప్రకాష్ నగర్ బుద్ధ శివాజీ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంట వర్మ, జెర్రిపోతుల బాబురావు, గౌరీ సేవా సంఘ సభ్యులు శరగడం గంగరాజు, రాపేటి రమణ, జరగడం నగేష్, చిన్నారావు, ఆదారి రమణ, గోవిందా, గౌరీ సంఘ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఒంటిపాక జంక్షన్‌లో తరచుగా ప్రమాదాలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని ఒంటిపాక జంక్షన్ వద్ద రోడ్డు నాణ్యత లోపం వలన తౌడు వ్యాన్ ఆదివారం బోల్తా పడింది. దీనికి సంబంధించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. కోర్రా, బోడపుట్టు, బొడ్డపుటు ఒంటిపాక ధాన్యం మిల్లుల నుంచి తౌడు లోడుతో వస్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వ్యక్తులు చూసి భయాందోళన చెందారు. ఈ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని వాహన చోదకులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తరచూ చోటు చేసుకుంటున్న ప్రమాదాలపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

నేడు ఉచిత నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి గ్రామంలో చిత్తూరు జిల్లాకి చెందిన అమర్ రాజ కంపెనీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సమిద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధిపై శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు సమిద సంస్థ కార్యదర్శి దొడ్డి వీరభద్రరావు, కో ఆర్డినేటర్ దీసరి బుద్ధరాజు తెలిపారు. ప్రతీ గ్రామంలో కొంతమందిని గుర్తించి వారికి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించికొని ఉపాధి పొందాలని సమిద అధ్యక్షులు పడాల రమణ తెలియజేసారు.

జగన్ సంక్షేమ పాలనకు పవన్ కళ్యాణ్ ఫిదా..!

గిరిజన కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభా స్వాతి రాణి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జగన్ ఇస్తున్న పథకాలు ఏవీతీయం అని నేడు విజయనగరం కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అన్నారు అంటే, జగన్ ప్రభుత్వంలో సంక్షేమం అద్భుతం అని పరోక్షంగా పవన్ కళ్యాణ్ అంగీకరించినట్లేనని జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి అన్నారు. రాష్ట్రంలో 31 లక్షల పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని, ఏ రాష్ట్రంలోనూ జరగని ఇళ్ళ నిర్మాణం ఆంధ్రప్రదేశ్ లో జరుగుతోందన్నారు. హౌసింగ్‌లో కూడా సీఎం జగన్ ఘనతనూ త్వరలో పవన్ కళ్యాణ్ అంగీకరి స్తారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పాలనను మెచ్చుకుంటున్నారన్నారు.

జేసీబీతో అన్యాయంగా ఇంటి గోడలు కూల్చివేత

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని పరవాడపాలెం గ్రామంలో డ్రైనేజీ పనులు పేరుతో అన్యాయంగా ఇంటి మెట్లు గోడలు జెసిబితో

సర్పంచ్, ఆయన అనుచరులు కూల్చి వేశారని గ్రామానికి చెందిన గొంతిని లోవ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా, ముందస్తు సమాచారం కానీ, నోటీసులు కానీ పంచాయతీ నుంచి తెలియపరచకుండా, దొంగచాటుగా సర్పంచ్, ఆయన అనుచరులు జెసిబిని తీసుకువచ్చి, డ్రైనేజీ వ్యవస్థ పేరుతో ఇంటి గోడలు, మెట్లును అన్యాయంగా తొలగించారని అన్నారు. దీనిపై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని, అలాగే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

విశాలాంధ్ర - పెదబయలు: మండలంలో సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ ఆధ్వర్యంలో కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు ఎఫ్ 198 కంపెనీ పెదబయలు సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పి.చర్యన్ రాజు, పెదబయలు పిఎస్ ఇన్చార్జి అయిన ముంచంగిపుట్టు ఎస్సై రవీంద్ర కుమార్‌లు దిగువ పేడాపల్లిలో యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, ప్రభుత్వం ద్వారా అందించే వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనబంగి సర్పంచ్ రాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత శివయ్య మృతి

విశాలాంధ్ర - అనకాపల్లి: సీపీఐ నాయకులు, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది సి.శివయ్య శుక్రవారం ఆకస్మి కంగా మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందు తున్నారు. అవకాపల్లిలో స్థిర నివాసమేర్పరచుకున్న ఆయన స్వగ్రామం అనం తపురంలో ఆదివారం అంత్యక్రియలు జరగను న్నాయి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వినియోగ దారుల రక్షణ చట్టంకు విస్తృత ప్రచారం కల్పించడం, ఉద్యమవ్యాప్తికి శ్రీకారం చుట్టిన మొట్టమొదటి వ్యక్తి శివయ్య. సాహితీవేత్త, రచయిత, జర్నలిస్ట్, సీపీఐ పార్టీ సానుభూతిపరుడు అయిన శివయ్య అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్య క్షునిగా సేవలందించారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), ఇండో సోవి యట్ కల్చరల్ ఫెడరేషన్ (ఇస్కఫ్), ఇండియన్ సొసై టీ ఫర్ కల్చరల్ కో ఆపరే షన్ అండ్ ఫ్రెండ్స్ షిఫ్, ఇంకా పలు ప్రజా సంఘాలకు అధ్య క్షునిగా కూడా వ్యవహరించారు. శివయ్య మృతికి సీపీఐ, పలు కార్యాల యాలు, అనకా పల్లి కోర్టు సముదాయంలలో ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, అనకాపల్లి జోన్ కార్య దర్శి వై.ఎన్.భద్రం, ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్, న్యాయవాది కనిశెట్టి సురేష్ బాబు, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, సీపీఐ పార్టీ నాయకులు కోన లక్ష్మణ్, కోరిబిల్లి శంకరరావు, న్యాయవాదులు సాయిలక్ష్మణ్, కొయిలాడ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కూన వెంకటేశ్వరరావు మరోసారి ఎన్నికయ్యారు. వెంకటేశ్వరరావు జోన్1 ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులుగా అనేక కాలం పనిచేసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన వెంకటేశ్వరరావు ప్రస్తుతం జీవీఎంసీలో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్నారు. అంచలంచలుగా పదోన్నతులు పొంది, రాష్ట్రంలో కంట్రీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సమస్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తూ సమర్థవంతంగా పనిచేస్తున్న వెంకటే

శ్వరరావును మరోసారి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడంపై టౌన్ ప్లానింగ్ అధికారులు అంతా హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనరల్ సెక్రటరీగా మోహన్‌బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా మురళీగౌడ్, శ్రీనివాస్, కోశాధికారిగా వి.కృష్ణ, ఇద్దరు జాయింట్ సెక్రటరీలను, 6గురు సభ్యులను ఎన్నుకున్నారు.

మొగదారమ్మ కాలనీవాసులకు తీరనున్న నీటికష్టాలు

విశాలాంధ్ర - మధురవాడ: జీవీఎంసీ 7వ వార్డు మొగదారమ్మ కాలనీలో నీటి సరఫరా కోసం పైపులు వేసే పనులు ప్రారంభం కావటంతో ఆ కాలనీవాసుల నీటి కష్టాలు తీరనున్నాయి. బలహీనవర్గాల కోసం రాష్ట్ర గృహ నిర్మాణ మండలి నిర్మించి

కేటాయించిన ఈ కాలనీలో ఇంటింటికీ నీటి సరఫరాకు అవసరమైన నీటి నిల్వకు సంపు ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకుతో సహా అన్నీ వున్నా ప్రధాన నీటి సరఫరాకు పైపులు వేయకపోవడంతో తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఇప్పుడు ఆ పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో నాగజ్యోతికి కాంస్య పతకం

విశాలాంధ్ర - నర్సీపట్నం: 42వ ఏపి స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖ ఉక్కు స్టేడియంలో జరిగిన పోటీలలో కొత్తకోట ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పివిఎం.నాగజ్యోతి 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాన్ని సాధించారు. అలాగే ఫిబ్రవరి నెలలో వెస్ట్ బెంగాల్‌లో జరగబోయే నేషనల్ కాంపిటేషన్‌కి ఎంపిక య్యారు. అలాగే 400 మీటర్ల రన్నింగ్ రిలే కాంపిటేషన్‌కి కూడా విశాఖజిల్లా తరఫున 2వ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డు అడవివరం శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి ఎన్వి నరసింహం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా చాచానెహ్రూ జయంతి వేడుకలు, 15న పుస్తక ప్రదర్శన, నూతన ధరావత్తుల స్వీకరణ, చిత్రలేఖనం పోటీలు, 16న గ్రంథాలయోద్యమ నేతల సంస్మరణ డ్రగ్స్ వినియోగంపై అవగాహన, 17న వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 18న సాహిత్య సమావేశం, దేశభక్తిపై పాటల పోటీలు, 19న మహిళా దినోత్సవ కార్యక్రమం దిశా చట్టం అమలు గురించి ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు. 20వ తేదీన వారోత్సవాలు ముగింపుతో పాటు వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం వుంటుందన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈనెల 14వ తేదీ నుండి

20వ తేదీ వరకు జరిగే 55వ గ్రంథాలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని స్థానిక శాఖా గ్రంథాల యంలో గోడ పత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, బివి నాగరాజు, దాడి కన్నారావు, ఎన్ టి ఎస్ మూర్తి, రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయకు తరలి వచ్చిన పర్యాటకులు

విశాలాంధ్ర - అరకులోయ: ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయకు పర్యాటకులు పోటెత్తారు. కార్తీక మాసం మొదటి వారం నుంచి పెద్ద సంఖ్యలో అరకులోయ అందాలను వీక్షించడానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. శని, ఆదివారం వీకెండ్‌ను ఎంజాయ్ చేయాలన్న తలం పుతో వివిధ రాష్ట్రాల నుండి, దేశాల నుండి కుటుంబ సమేతంగా అరకులోయకు తరలివచ్చారు. దీంతో అరకులోయ పరిసర ప్రాంతాలన్నీ సందడి సందడిగా మారాయి. ప్రధానంగా చాపరాయి జలపాతం, గిరిజన సంస్కృతిక మ్యూజియం, గాలికొండ వ్యూపాయింట్, సుంకరమెట్ట కాఫీతోటలు, తాడిగూడ జలపాతం తదితర ప్రాంతాలలో పర్యాటకులతో సందడి కనిపిస్తుంది. కరోన ప్రభావంతో గత ఏడాది అంతంత మాత్రంగానే పర్యాటకులు తరలి వచ్చేవారు. అయితే ఈ ఏడాది కరోనా తగ్గుముఖం పట్టడం అలాగే దసరా కార్తీక మాసం కావడంతో అరకులోయ పరిసర ప్రాంతాల అందాల ఆస్వాదనకు సందర్శకులు తరలి వస్తున్నారు. ఈ కారణం వలన విశాఖ అరకులోయ ఘాట్ రోడ్ శివలింగపురం నుండి అరకు లోయ పట్టణం వరకు వేలాది సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుండడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అయింది. ట్రాఫిక్ సమస్య ఎలా ఉన్నప్పటికీ చాలా నెలల తర్వాత అరకు లోయకు కొత్త కళ వచ్చి పడిందని చెప్పవచ్చు. వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా ఉండడంతో పర్యాటకులు ఎక్కడి కక్కడ సేదతీరుతూ ఆహ్లాదం పొందుతున్నారు. పర్యాట కుల తాకిడి పెరగడంతో ఆటోవాలాలు, కార్లు, జీపులు, యాజమాన్యం చిల్లర వర్తకులు లాడ్జి యజమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా వ్యాపా రాలు లేక పర్యాటకుల కోసం ఎదురు చూస్తున్నామని కార్తీక మాసం పుణ్యమా అంటూ పర్యాటకుల తాకిడి పెరగడంతో వ్యాపారాలు జరుగుతు న్నాయని వారంతా చెబుతున్నారు. ఈ సీజన్ ఇలాగే కొనసాగితే మాకష్టాలు అప్పులు తీర్చుకో కలుద్దామని వారుచెబుతున్నారు. ఇదిఇలా ఉండగా పర్యాటక ప్రాంతాల్లో రోజురోజుకు రద్దీ పెరగడంతో పోలీస్ శాఖ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా అరకులోయ ఎన్టీఆర్ గార్డెన్ నుండి వలస రైల్వే స్టేషన్ వరకు డివైడ్ నిర్మాణం జరగడంతో పర్యాటక వాహనాలు పార్కింగ్ తీవ్ర సమస్య ఏర్పడుతుంది. దీనివలన ప్రధాన రహదారిలోని గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయి. ముందుగానే పోలీస్ శాఖ పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి పర్యాటకులకు పార్కింగ్ ప్రదేశాలు చూపించాలని దీని వలన ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాదని పలువురు అంటున్నారు.

ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం....

గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు అధికారుల ఆదేశాలు బేఖాతరు

విశాలాంధ్ర - పాడేరు: స్థానిక జిల్లా కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా రెవెన్యూ పంచాయతీ, ఆర్ అండ్ బి ప్రభుత్వ స్థలాలను గిరిజనేతరులు కాజేసి అక్రమ నిర్మాణాలు, వ్యాపార సముదాయాలు నిర్మించుకుంటున్నారు. దీనిపై అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినా వాటిని బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ స్థలాలు లేకుండా వ్యాపార సముదాయాలు నిర్మించుకొంటున్నారు. స్థానిక భారత్ పెట్రోలియం బంక్ పరిసర ప్రాంతాలలో రహదారులకు ఇరువైపులా పంచాయతీ, ఆర్ అండ్ బి, రెవెన్యూ స్థలాలను కబ్జా చేస్తూ విచ్చలవిడిగా నిర్మాణాలు చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు ఆర్ఐట భాస్కర్‌రావు, వీఆర్వో జోగారావు స్పందించి వాటిని తొలగించే ప్రయత్నం చేస్తే వారిపై కూడా తీవ్ర వాగ్వాదానికి దిగి రెవెన్యూ అధికారులను కూడా బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు. రెవెన్యూ పంచాయితీ ఆర్ అండ్ బి స్థలాలను కబ్జా చేసి విచ్చలవిడిగా గిరిజనేతరులు వ్యాపార సముదా యాలను నిర్మించుకుంటున్నా ఉన్న తాధికారులు స్పందించకపోవడం గమనార్హం. గిరిజనుల హక్కులు చట్టాలకు భంగం కలిగిస్తున్నా రని గిరిజ నులు వాపోతున్నారు. ఆ పరిసర ప్రాం తాలలో నిర్మించుకున్న నిర్మాణాలకు రెవెన్యూ, పంచా యితీ, విద్యుత్ శాఖల అనుమతులు లేకుండానే విచ్చల విడిగా నిర్మాణాలు చేస్తున్నారు. అంతేకాకుం డా అక్కడే ఉన్న భారత్ పెట్రోల్ బంక్ యజమాని

సులబ్ కాంప్లెక్స్ శ్మశాన వాటిక రక్షణ గోడలకు ప్రమాదం వాటి ల్లేలా చుట్టు పక్కల స్థలం కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడు తున్నాడు. దీనిపై స్థానికులు స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ ఉన్నతాధికారులు స్పందించకపోవడం అ న్యాయమని గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు స్పందించి 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి గిరిజనుల చట్టాలు హక్కులను కాపాడాలని కోరుతున్నారు.

పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఆనందపురం: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు జన సైనికులు సాదర స్వాగతం పలికారు. జనసేన సామాజిక పరిశీలనలో భాగంగా జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా విజయనగరం పర్యటన నిమిత్తం వెళ్తున్న పవన్ కల్యాణ్‌కు ఆనందపురంలో ఘన స్వాగతం లభించింది. పవన్ కళ్యాణ్ ఆనందపురం వస్తారని సమాచారంతో నాయకులు, సైనికులు, వీర మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఆనందపురం నాయకుల అభ్యర్థన మేరకు అధినేత ఐదు నిమిషాల సమయం కేటాయించి అందరికీ అభివాదం చేస్తూ విజయనగరం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాకరి శ్రీనుబాబు, మజ్జి శ్రీనివాసరావు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, తమ్మిన అప్పలరాజు, దుక్క వెంకటరావు, పరిమి భువనేశ్వరి, టెడ్లపు నర్సింగరావు, తాడివాడ శివకృష్ణ, మీసాలు నాగేశ్వరరావు, బాలు, బొద్దాపు గోవిందు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

బాలల దినోత్సవం

విశాలాంధ్ర - అనకాపల్లి: మునగపాక మండలం నాగులపల్లిలో గల చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు ఆటల, పాటలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు సుజాత మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి పౌరులని ఆదర్శనీయమైన ప్రవర్తన ద్వారా దేశానికి మంచి బాలలను అందించే బాధ్యతను ప్రతి ఒక్క పౌరులు తీసుకోవాలని ఆమె సూచించారు. చిన్నప్పటినుండి మంచి అలవాటులతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా అలవాటు చేయాలన్నారు. బాలలకు యోగ ధ్యానం గురించి వివరించి ఆటల పోటీలు నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. విజేతలకు జేయంజే స్కూల్ సిస్టర్ మంజుల, హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్ డైరెక్టర్ గిరీష్ బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులచే ప్రదరించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

నాతవరం: చిన్నారులను ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో గొప్పవారు అవుతారని హెల్పింగ్ హార్ట్స్ ప్రతినిధి జి.హరి తెలిపారు. ఆదివారం నాతవరం కళ్యాణ మండపంలో హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ శివబాలాజీ విద్యార్థులను పరీక్షించి మందులు అందించారు. చిన్నారులు అల్లూరి సీతారామరాజు సావిత్రిభాయ్, జవహర్‌లాల్ నెహ్రూ జీవిత వృత్తాంతాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ ప్రతినిధులు గుప్తా, రాఘవ, కిట్టు, సౌమ్య, మాధురి, నాయుడు, శంకర్, స్థానిక ఎన్‌వైసి సంఘం అధ్యక్షులు కె.త్రినాథ్ పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరాలపై దాడులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం నగరం శివారు జీడితోటల్లో ఆదివారం కోడిపందేల శిబిరాలపై దాడులు చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. ముందస్తు సమాచారం రావడంతో దాడులు చేసి రెండు కోళ్లు, 300 నగదు పట్టుబడినట్లు తెలిపారు.

నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా నర్సీపట్నం నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలు నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ యొక్క క్రీడాపోటీల్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ సంబంధిత క్రీడాకారులు 185 మందితో పాటు పిడి కె.వరహాలబాబు, టి.రమణ, కోటిబాబు, అమర్, ప్రశాంత్ పిడిలు రవి, ప్రశాంత్, డి.రవి, శాప్ కోచ్ అబ్బు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం జెడ్పీహెచ్ స్కూల్‌లో 1987-88కు సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆదివారం రాచపల్లి కామేశ్వరమ్మ గుడి వద్ద ఆత్మీయ కలయిక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒక చోటుకు చేరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను నివృత్తి చేసుకొని సందడి చేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - నర్సీపట్నం: లయన్స్ క్లబ్ నర్సీపట్నం నవ్య వారి ఆధ్వర్యంలో నర్సీపట్నం లైఫ్ లైన్ ఆసుపత్రి వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ డి.రాఘవేంద్రరావు చేతుల మీదుగా ప్రారంభించారు. శిబిరంలో సుమారు 100 మంది రోగులకు బిపి, సుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే సుగర్ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఆహారపు అలవాట్లు గురించి వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జి.విజయశాంతి, ఎల్.సాధిమ, బంతు జగదీష్, లాలం వంశీకృష్ణ, లయన్స్ క్లబ్ నవ్య అధ్యక్షురాలు చెరుకూరి ఇందిర, కార్యదర్శి డాక్టర్ విజయశాంతి, కోశాధికారి సాధిమ, జోన్ చైర్మన్ టి.శివశ్రీనివాస్‌రాజు, సభ్యులు చెరుకూరి సతీష్, వెలగా నారాయణరావు, కుప్పిలి శ్రీనివాసరావు, గుంటూరు చంద్రరాజు, చెరుకూరి రాజ్‌నరేన్ పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: డివిజన్ కేంద్రమైన నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని శాఖ గ్రంథాలయ అధికారి రాజుబాబు కోరారు. ఈ మేరకు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. 14వ తేదీన బాలల దినోత్సవం, జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పుస్తకం ప్రదర్శన, సభ్యత్వ సేకరణ కార్యక్రమాలు, 16న గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులకు నివాళులు, 17న కవి సమ్మేళనం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, 18న విద్యార్థులకు క్విజ్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

మాకవరపాలెం: ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని మాకవరపాలెం శాఖ గ్రంథాలయాధికారి వి.చంద్రకళ తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ నె 14న ఉదయం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మ్యూజికల్ చైర్, లెమన్ అడ్ స్పూన్(2, 3, 4, 5 తరగతి వరకు), 15న పుస్తక ప్రదర్శన, డిపోజిట్‌ల సేకరణ, చిత్రలేఖనం, 16న చదరంగం పోటీలు, 17న వ్యాసరచన పోటీలు, 18న నృత్య పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. 20న ముగింపు సభ, బహుమతి ప్రధాన చేయడం జరుగుతుందన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాడేరు: మానవ హక్కుల మిషన్ నార్త్ ఆంధ్ర డివిజన్, కిమ్స్ ఐకాన్ స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో సంయుక్తంగా పాడేరు మండలం, కిండంగి పంచాయతీ కేంద్రంలో మెగా మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించి రోగులకు (సుగర్), (బి.పి), (ఇ.సి.జి), (2డి ఈకో) పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవ హక్కుల మిషన్ ఉత్తరాంధ్ర డివిజన్ ప్రెసిడెంట్ డి.టి.వి. ఎన్. స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథులు కిండంగి సర్పంచ్ శ్రీలక్ష్మి విశ్వనాథ్, గ్రామ పెద్దలు బొర్ర నాగరాజు, కంగు అప్పారావు పాల్గొని నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర డివిజన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఏ.వి.యస్.లత, డాక్టర్ సి.హెచ్.ఎస్.మూర్తి, వెల్ఫేర్ సెక్రటరీ మల్లికార్జున్, ముత్యాలమ్మ, జిల్లా ప్రెసిడెంట్ చల్లంగి, సూర్యనారాయణ, వైస్ ప్రెసడెంట్ రిమెల ధారాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దనమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట: మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపిపి మలసాల ధనమ్మ జన్మదిన వేడుకలు మండలంలోని ఏయస్ పేట గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగాయి. విశాఖ డైరీ ఏఎస్ పేట బిసిసి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో ముందుగా డైరీ సూపర్వైజర్ పైలా రామచంద్రరావు, పాల సంఘం అధ్యక్షులు తురకలపూడి రాజబాబు, సత్యనారాయణ రాజు, కసిరెడ్డి కన్నయ్య, సోమిరెడ్డి గోవింద నారాయణరావు, పాల సంఘం సిబ్బంది ధనమ్మకి గజమాల వేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ సిబ్బంది జెర్రిపోతుల నూకునాయుడు, గొంతిని శ్రీనివాసరావు, ప్రసాద్, సంజీవి, శ్రీను, గోవిందు దాసు రాజు, అభిమానులు పాల్గొన్నారు.

మా కుమారుడి ఆచూకీ తెలపరూ...

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయతీ పెద్ద తమెంగుల గ్రామానికి చెందిన తమ కుమారుడు కిల్లో సొమర (21) కనిపించడం లేదని తల్లిదండ్రులు కిల్లో సొనియా, రొయిలలు వాపోయారు. ఈ మేరకు తల్లిదండ్రులు ఆదివారం విలేకరుల వద్ద వాపోయారు. జీవనోపాధి కోసం గత నెల కాకినాడలోని అమలాపురంలో గల చేపల చెరువుకు వెళ్లి కూలి పని చేస్తున్నాడని, ఇదే క్రమంలో వారం రోజుల తర్వాత మొబైల్ ఫోన్ పాడవడంతో రిపేర్ చేయించేందుకు సమీపంలో గల సెల్ పాయింట్‌కు వెళ్లి షాపు యజమానికి ఫోన్ ఇచ్చాడని, మరల ఫోన్ కోసం వారం రోజులైనా సెల్ పాయింట్‌కు వెళ్ళకపోవడంతో సదరు సెల్ పాయింట్ యజమాని అదే చేపల చెరువులో పనిచేస్తున్న పెద్ద తమేంగుల గ్రామ తోటి యువకుడికి షాప్ వద్దకు వచ్చి ఫోన్ తీసుకోమని సమాచారం అందించాడని అన్నారు. దీంతో తన తోటి యువకుడు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యాడని, వెంటనే విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో అతనిపై ఆరా తీయగా విషయం బయటపడిందని, చేపల చెరువు నుండి బయటకు వెళ్లిన సొమర అటు చేపల చెరువుకు వెళ్ళలేదని, అలాగే ఊరు సైతం రాలేదని సొమర తల్లిదండ్రులు వాపోయారు. తమ కుమారుడి ఆచూకీ ఎవరికైనా తెలిసిన వెంటనే 7671886522, 9381044792, 6300414298కు సమాచారం ఇవ్వాలని తల్లిదండ్రులు కోరారు.

ఏవీ రమణారావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం అపార్టుమెంట్, కాలనీల్లో నివశిస్తున్న మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే ఎవి రమణారావుకు నిజమైన నివాళని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తెలిపారు. వార్వా, సాహితీస్రవంతి సంఘాల్లో నాయకత్వ బాధ్యతల్లో ఉంటూ మధ్యతరగతి ప్రజల సమస్యలపై పనిచేసిన సీనియర్ నాయకులు ఎవి రమణారావు ద్వితీయ వర్ధంతి సభ జివిఎంసి 18వవార్డు అంజయ్యనగర్ కాలనీలో వార్వా, ఐద్వా, డివైఎఫ్ఐ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాహాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వార్వా జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో ఐద్వా జిల్లా నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, కె.కుమారి, వార్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బి.గణేష్, జోన్ కార్యదర్శి కె.ఎం.కుమార్‌మంగళం, రమణారావు సతీమణి, ఐద్వా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండిమాంబ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: యలమంచిలి మండలంలో మేజర్ పంచాయతీ అయిన ఏటికొప్పాక గ్రామంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బండిమాంబ అమ్మవారి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పండగ సందర్భంగా గ్రామంలో పలు వీధులన్నీ విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించి చూపరులను ఆకట్టుకునేలా భారీ బొమ్మల సెట్టింగులను ఏర్పాటు చేశారు. అమ్మవారిని అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి బి.గోవింద్, జెడ్పిటిసి ఎస్.సంధ్యారాణి, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి, గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, ఎంపిటిసి ఎన్.దేముడమ్మ, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, వైసిపి యలమంచిలి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కె.త్రినాథ్, బి.ఎర్రయ్య దొర, ప్రతాప్ బాబులతో పాటుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, కానుకలు సమర్పించారు. యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఎస్సై కె.సన్నిబాబు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

పర్యాటకులతో విశాఖ కిటకిట..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ అందాలు తిలకించేందుకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. కార్తీక మాసం కావడంతో పర్యాటకులు తాకిడి మరింత పెరిగింది. విశాఖ నగరంలో తీర ప్రాంతంలో తీవ్ర సందడి నెలకొంది పార్కులన్నీ పర్యాటకలతో నిండిపోయాయి. కోస్టల్ బ్యాటరీ నుంచి ఆర్కే బీచ్, తెన్నేటి పార్కు జోడిగుడ్లపాలెం, సాగర్ నగర్ రుషికొండ, తొట్లకొండ, ఎర్రమట్టి దెబ్బలు, భీమిలి బీచ్ వరకు పర్యాటకులు అధికంగా తరలివచ్చారు. శని, ఆదివారాలు సెలవు కావడంతో మరింత పర్యాటకుల సందడి కనిపించింది. పిల్లలు అధిక సంఖ్యలో తీర ప్రాంతాల్లో పిక్నిక్ లతో సందడి చేశారు. జూ పార్క్, వుడా పార్క్, సిటీ సెంట్రల్ పార్క్, కైలాసగిరి, శివాజీ పార్క్, లుంబిని పార్క్ ల్లో కుటుంబ సభ్యులతో, బంధువులు మిత్రులతో అధిక సంఖ్యలో కిటికీటలాడుతూ పర్యాటకులు కనిపించారు. సముద్ర తీరంలో స్నానాలు చేస్తూ పిల్లలు, వృద్దులు, మహిళలు అని తేడా లేకుండా కేరింతల కొడుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల తో పాటు ఉభయగోదావరి జిల్లల నుండి రాష్ట్రం నలుమూలల నుండి తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిస్సా, జార?ండ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో విశాఖ ఈ మూడు నెలల్లో అధికంగా తరలి వస్తారు. నవంబర్, డిసెంబర్, జనవరి నెలలో పర్యాటకుల తాకడి అధికంగా ఉంటుంది. వాతావరణం పూర్తిగా చల్లగా ఉండడంతో ఈ ప్రాంతంలో సేధతీరేందుకు పర్యాటకులు తరలివస్తుంటారు. ఇక ఆంధ్ర ఊటీగా ప్రసిద్ధి గాంచిన అరకు, లంబసింగి ప్రాంతాల్లో పర్యాటకుల తాకిడి అధికంగానే ఉంది. విశాఖ మన్యం అందాలతో పాటు మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పర్యాటకలు ఆ వాతావరణాన్ని ఆస్వాదించడానికి అరకు ప్రాంతానికి ఈ మూడు నెలలు తరలివస్తున్నారు. దీంతో రిసార్ట్స్, హెూటల్స్ ఖాళీ లేకపోవడంతో అధిక ధరలు పలుకుతున్నాయి. మరోపక్క ప్రైవేట్ ట్రావెల్స్ కు ఈ మూడు నెలలు పండగే. రుషికొండ బీచ్ లో బోట్ షికారుకు చాలా గిరాకీగా మారింది. రిషికొండలో ఇటీవల టీటీడీ నిర్మించిన వెంకటేశ్వర స్వామి గుడిని సందర్శించడానికి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ముఖ్యంగా వీకెండ్ రోజుల్లో విశాఖలో పర్యాటకుల సందడి లక్షల్లోనే కనిపిస్తుంది. మరోపక్క పిక్నిక్ ల సందడి అధికమైంది, వివిధ సంఘాలు, అసోసియేషన్లు, కుల సంఘాలు, వివిధ కాలనీ అసోసియేషన్లు, కాలేజీ ,స్కూల్ విద్యార్థులు ,ఉపాధ్యాయులు పిక్నిక్ లతో సందడి చేస్తున్నారు. శని, ఆదివారాల్లో పర్యాటకులు అధికంగా ఉండడంతో ఫుడ్ కోర్టు లకు, వీధి వ్యాపారులకు మరింత డిమాండ్ పెరిగింది. పర్యాటకుల సందర్శన ప్రాంతాలకు టికెట్లు ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుంది.

స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను ఆదుకోవాలి

భారతీయ ఆదివాసుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రామగోపాల్

విశాలాంధ్ర - సీలేరు: స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన గిరిజన స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులు పేదరికంలో జీవిస్తున్నారని, వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని భారతీయ ఆది వాసుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గడుతూరి రామగోపాల్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సాముండా జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని నవంబర్ 15వ తేదీన ప్రతీ ఏడాది జనజాతీయ గౌరవ దివస్ జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది నిర్ణయించిందని, బ్రిటిష్ సామ్రాజ్యంపై దేశం లోని వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటాలు, వారి త్యాగాలు మరొకసారి మనందరికీ గుర్తు చేసుకొనే అవకాశం లభించడం చాలా సంతోషకరమని అన్నారు. గిరిజన స్వాతంత్ర సమరయోధులు గాం గంటందొర, గాం మల్లుదొర, బోనంగి పండుపడాల్, తగ్గి వీరయ్యదొర, బంకుల మోదిగాడు, గోకిరి ఎర్రేసు, శంకోజి ముక్కుడు, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాల్, కంకిపాటి తట్టుపడాల్ తదితర ఇంకా అనేక మంది వీరుదు బ్రిటిష్ సామ్రాజ్యంపై పోరాడి వీరమణం పొందారన్నారు. ఈ సందర్భంగా దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన స్వాతంత్ర సమరయోధులు రాణిగైడన్లూ, కొమురం భీం, షహీద్ లక్ష్మణ నాయక్, సిద్ధూ, ముర్ము, కాన్హూ ముర్ము, తిలక్‌మజ్జి, తిరోత్‌సిగ్ సియాం, జూత్రా భగత్, తెలంగా ఖరిమా మొదలగు వారిని మనందరం ఎల్లప్పుడూ స్మరి ంచుకోవాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మన్యం పితూరీగా ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొని అమరులైన గిరిజన స్వాతంత్ర సమరయో ధుల కుటుంబీకులు పేదరికంలో జీవిస్తున్నారని, వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

పేదలకు కన్నీళ్లు తెప్పిస్తున్న జగనన్న ఇళ్లు

విశాలాంధ్ర - నాతవరం: జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. ఆదివారం నాతవరం మండలం చెర్లోపాలెం, జిల్లేడుపూడి గ్రామాల్లో జగనన్న ఇళ్లు పేదల కన్నీళ్లు జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం నిర్వహించి జగనన్న ఇళ్ల లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాలకు దూరంగా పలు చోట్ల ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారన్నారు. లోతట్టు ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికే జలమయమయ్యే మునక ప్రాంతంలో స్థలాలను కేటాయించి ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారని, ఈ రోజు తాము ఆ ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తే మొత్తం బురద నీటితో నిండిపోయిందన్నారు. హైటెన్షన్ వైర్ల కింద ఇళ్ల స్థలాలు కేటాయించడం ఏంటన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ గడపగడపకు తిరుగుతూ అభివృద్ధి అంటున్నారని, పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పరిస్థితిని స్వయంగా తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా జగనన్న ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం యూత్ అధ్యక్షులు బైన మురళీ, నాతవరం మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పొన్నపు పోతురాజు, మండలం నాయకులు శ్రీను, శ్రీనివాసరావు, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా థాంక్యూ సీఎం సార్..

విశాలాంధ్ర - పాడేరు: విజయవంతంగా పాడేరు డివిజన్ సచివాలయ ఉద్యోగులు థాంక్యూ సీఎం సార్ ప్రోగ్రాంని నిర్వహించారు. శనివారం స్థానిక తలారసింగి ఆశ్రమ పాఠశాల ఆవరణ మైదానంలో పాడేరు డివిజన్ పరిధిలో సచివాలయ ఉద్యోగులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ వ్యవస్థను పటిష్ట పరుస్తూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మించారని ఆ కలలను సాకారం చేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని మాట తప్పని, మడమతిప్పని ముఖ్యమంత్రి తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమకు పర్మినెంట్ చేశారని తెలిపారు.

గ్రామ స్థాయిలో ఇంటింటికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలని సచివాలయ వ్యవస్థను మరింత పటిష్టంగా ముందుకు సాగాలని కోరారు. తమకు అండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ముఖ్యమంత్రి ఆశయ సాధనకు తామంతా కృషి చేయాలని తోటి సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోయిని కోటి బాబు, ఉబెటి నరేష్, కింజేడి లోకేష్ కుమార్, రామకృష్ణ, సోరేడ వరలక్ష్మి, మహిళా పోలీస్, సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రామోంటనా కుకింగ్ స్టవ్‌ల వినియోగంపై అవగాహన సదస్సులు

క్రాప్ జోన్ ఎండి సాయిబాబా

విశాలాంధ్ర -పాడేరు: ట్రామోంటనా కంపిని కుకింగ్ స్టవ్వుల(పొగరాని పోయిలు) వినియోగం పై మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టామని క్రాప్ జోన్ ఎండి సాయి బాబా ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ నేడు మండలంలో మోదపల్లి గ్రామం నుండి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టానున్నామని అన్నారు. పొగరాని పొయ్యిల వినియోగంపై ప్రజల్లో ఏమాత్రం అవగాహన లేదని, కాలుష్యానికి అనుగుణంగా ప్రజాల ఆరోగ్యాల దృష్ట్యా ట్రామోంటనా కంపెనీ తయారు చేసిన పొయ్యిల వినియోగం ఇప్పుడు చాలా అవసరమని, కార్బన్ కాలుష్యం, వినియోగదారుల శ్రమ కుదింపు తదితర అంశాలపై సదస్సులో పూర్తిగా వివరించబడతాయని అన్నారు. క్రాప్ జోన్ సంస్థ ఇప్పటికే మారుమూల ప్రాంతాల్లో పర్యటించి కట్టెలతో మహిళలు ఎంత శ్రమ పడుతూ వంటలు చేస్తున్నారో గుర్తించామని అన్నారు. అటువంటి వారికి మాత్రమే ఈ పొయ్యిలు అందజేయడం అవుతుందని తెలిపారు. ఈ సదా అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సోమవారం నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పంచాయతీ సర్పంచు కొర్ర మంగమ్మ, పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచు కొట్టగుల్లి.ఉషారాణి, కాఫీ ఫార్మర్స్ యూనియన్ అధ్యక్షులు పాలికి లక్కు హాజరు కానున్నారాని తెలిపారు.

నేడు పలు గ్రామాల్లో గడప-గడపకూ మన ప్రభుత్వం

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని భూర్జ పంచాయతీలోని పలు గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుందని ఎంపీపీ కూడా రాజుబాబు, పార్టీ మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు తెలిపారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి సుమారు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పర్యటించనున్నారని ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేవి మారథాన్‌లో కేజీబీవీ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆనందపురం: విశాఖలో జరిగిన తూర్పు నౌకాదళ్ కామెంట్స్ నేవీ మారథాన్ విన్యాసాలలో భాగంగా ఆనందపురం కేజీబీవీ విద్యార్థులు పాల్గొని పలు ప్రదర్శనలు ఇచ్చారు. నేవీ కమాండ్స్ విన్యాసాలులో భాగంగా భీమునిపట్నం కేజీబీవీ విద్యార్థులు 20, ఆనందపురం 15 మంది, పద్మనాభం 15 మంది, మొత్తం 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పరుగు పందెంలో విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోతో పాటు టీ షర్టులు అందించారు. నేవీ మారథాన్‌లో పాల్గొనడానికి అవకాశం కల్పించిన ఏపీసీ శ్రీనివాసరావుకు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి చంద్రకళ అభినందనలు తెలిపారు.

వాతావరణం మార్పుతో వరి రైతుల్లో ఆందోళన

విశాలాంధ్ర - మాకవరపాలెం: వాతావరణం మార్పుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఆశించిన మేర వరిసాగు చేయకపోయినా కొన్ని చోట్ల ముదస్తు నాట్లు వేయడంతో 70 శాతం వరి పంట కోతకు సిద్ధంగా ఉంది. ఏటా ఇదే సమయంలో తుపాన్‌లకు తీరని నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికందే సమయంలో రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు చేసుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆకాశం మేఘావృతమై చిరుగాలులు వీస్తున్నాయి. ఈ గాలులతో పంట నేలకొరిగి పోతుందని వారంటున్నారు. ఇప్పటికే తెగుళ్ల ధాటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మరల ఇప్పుడు తుపాన్ భయంతో భయాందోళన చెందుతున్నారు. ఎటువంటి వర్షాలు కురవకపోతే పంట ఇంటికి చేరుతుందని వారంటున్నారు.

నేడు విశాఖలో కార్తీక మహాదీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీటీడీ శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్, విశాఖపట్నం కార్తీక మహా దీపోత్సవం కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జరుగనున్న కార్తీక మహాదీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ సీఈవో షణ్ముఖ్ కుమార్ తెలిపారు. విశాఖ నగరంలోని ఎంవీపీ కాలనీలో గల టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈవో మాట్లా డుతూ సోమవారం సాయంత్రం 5.30 గంటలకు రామకృష్ణ బీచ్ కాళీ మాత అమ్మవారి గుడి ఎదురుగా సాగర తీరాన అంగరంగ వైభవంగా కార్తీక మహా దీపోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి స్వామివారు మంగళాశాసనాలు అందిస్తారని వెల్లడిం చారు. టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి పాల్గొంటారని తెలిపారు. విష్ణుసహస్ర నామం, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి స్తోత్రాలు పారాయణం చేస్తారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్ర మాల్లో భాగంగా ఏబి.బాలకొండల రావు బృందంతో నృత్యం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తనల ఆలాపన జరుగుతాయన్నారు. అంతకు ముందు టిటిడి ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి నేతృత్వం లోని అధికారుల బృందం రామకృష్ణ బీచ్ వద్ద గల దీపోత్సవం వేదిక పనులను పరిశీలించారు. ఆర్డీవో హుస్సేన్, పోలీసు అధికారులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో దాతలు రాజేష్, హిమాంశు ప్రసాద్, టిటిడి ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, పిఆర్‌ఓ డా.టి.రవి, డిఇ శ్రీ రవిశంకర్ రెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్, విజివో శ్రీ మనోహర్ పాల్గొన్నారు.